## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప బద్రీ అనుచరుల సంఘటనల విశ్వాస భరిత ప్రస్తావన
## ఇండోనేషియా ముబల్లిఘ్ సిల్సిల గౌ॥ సుయూతి అజీజ్ అహ్మద్ గారి సద్గుణముల ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 30.11.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మోర్డన్ (ఇంగ్లాండ్)లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి అనుచరులు హజ్రత్ సాబిత్ బిన్ అబ్దుల్లాహ్ అన్సారి గారు బదర్, ఉహద్, యమామ యుద్ధములలో కూడ పాల్గొనిరి. యమామ యుద్ధములోనే అమరులైరి.

మరొక అనుచరులు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అర్ఫ యుండిరి. వీరు హజ్రత్ జాఫర్ బిన్ అబి తాలిబ్ వెంట ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసిరి. బదర్ యుద్ధములో పాల్గొనిరి.

మరొక అనుచరులు హజ్రత్ అత్బ బిన్ అబ్దుల్లాహ్ యుండిరి. వీరు బైఅత్ ఉఖ్బా, బదర్ యుద్ధములో పాల్గొనిరి.

మరొక అనుచరులు హజ్రత్ ఖైస్ బిన్ అబీ సా'సఆ అన్సారి యుండిరి. వీరు 70 మంది అన్సార్‌తో కలిసి బైఅత్ ఉఖ్బాలో పాల్గొనిరి. బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొను సత్కారము వీరికి లభించెను. బదర్ యుద్ధము కొరకు బయలు దేరగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ సైన్యముతో మదీనా బయట బుయూతుస్సుఖ్యా ప్రాంతములో విడిది చేసిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పర్యటించే ఉత్సాహములో వచ్చిన చిన్న వయస్కులైన బాలలు ఇక్కడి నుండి తిరిగి పంపించబడిరి. సుఖ్యా నుండి బయలు దేరే సమయమున ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిములను గణించాలని హజ్రత్ ఖైస్ బిన్ అబీ సా'సఆను ఆదేశించిరి. హజ్రత్ ఖైస్ లెక్కించి 313 అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇది విని ఆనందించి తాలూత్ సహచరుల సంఖ్య కూడ ఇంతే వుండెనని అనిరి.

ఇదే విధంగా బదర్ యుద్ధము రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాఖ సారథ్యము వీరికి అప్పగించిరి. సైన్యము వెనుక నడుచుచు సైన్యమునకు రక్షణగా యుండు బృందమును సాఖ అంటారు. ఒకసారి వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్తా! నేను ఎంత కాలములో పవిత్ర ఖుర్ఆన్‌ను పూర్తిగా పఠించవచ్చును. 15 రాత్రులలో అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. నేనింతకంటే ఎక్కువ శక్తిని కలిగివున్నానని హజ్రత్ ఖైస్ అనిరి. ఒక శుక్రవారము నుండి మరో శుక్రవారము వరకు పూర్తి చేయమని వారు సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. నేనింతకంటే ఎక్కువ శక్తిని కలిగివున్నానని వారనిరి. వారు ఇలాగే చాలా కాలము వరకు పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించిరి. వారు వృద్ధాప్యమునకు చేరినప్పుడు తమ కనులకు పట్టి కట్టుకోసాగిరి. అప్పుడు వారు 15 రాత్రులలో పూర్తి చేయడం మొదలు పెట్టిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతిని నేను స్వీకరించియున్నచో బాగుండెనని వారు బాధ పడేవారు.

హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ మరొక అనుచరులుండిరి. వీరు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమీప బంధువులు. ఆరంభములోనే విశ్వసించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారెఅర్ఖమ్‌నకు మారక ముందే వీరు విశ్వాసము ప్రకటించిరి. హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ తమ ఇద్దరి సోదరులు హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్, హజ్రత్ హుసైన్ బిన్ హారిస్‌తో కలిసి మదీనా వైపు ప్రస్థానము చేసిరి. హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్‌నకు హజ్రత్ ఉమైర్ బనిల్ హమ్మామ్‌ను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరులుగా చేసిరి. వీరిద్దరు బదర్

యుద్ధములో అమరులైరి.

ప్రస్థానమునకు 8 నెలల అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 60 లేదా 80 మంది సైనికులతో హ్రజత్ ఉబైదహ్ బిన్ హారిస్‌ను పంపిరి. హ్రజత్ ఉబైదహ్ బిన్ హారిస్ కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక తెల్లటి పతాకము సిద్ధము చేసిరి. దానిని హ్రజత్ ముసత్తహ్ బిన్ అసాస పట్టుకొనిరి. ఖురైషీయుల ఒక వ్యాపార బృందమును మార్గమధ్యలో నిలువరించాలని ఈ సైన్యము పంపబడెను. ఖురైషీయుల బృందమునకు అబూసుఫ్యాన్ సైన్యాధిపతిగా యుండెను. ఇందులో 200 మంది యుండిరి. అనుచరుల ఈ బృందము రాబిఖ్ లోయ అనే ప్రాంతములో ఈ బృందమునకు తారసపడెను. రెండు పక్షములు పరస్పరం బాణములతో మాత్రమే తలపడిరి. యుద్ధము కొరకు ముఖాముఖి నిలబడలే పరిస్థితి తలెత్తలేదు. ముస్లిముల తరపున మొట్టమొదటి బాణము హ్రజత్ సాద్ బిన్ అబి వఖ్ఖాస్ విసిరి. ఇస్లాం తరపున విసిరిన మొదటి బాణమిది. హ్రజత్ ఉబైదహ్ బిన్ హారిస్ సారథ్యములో వెలువడిన ఈ సైన్యము ఇస్లాం తరపున రెండవది.

బదర్ యుద్ధము రోజున వీరు రజియల్లాహు అన్‌హు ముస్లిముల తరపున వలీద్ బిన్ అత్బతో తలపడిరి. ఈ సంఘటన గురించి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఒక సూక్తి అవతరించినదని హదీసులలో కథనము గలదు. హ్రజత్ అలీ ఇట్లు ఉల్లేఖించిరి. هٰذٰنِ خَصۡمٰنِ اخۡتَصَمُوۡا فِیۡ رَبِّہِمۡ అను సూక్తి బదర్ యుద్ధము సందర్భమున తలపడిన హ్రజత్ హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్, హ్రజత్ అలీ బిన్ అబీ తాలిబ్, హ్రజత్ ఉబైదహ్ బిన్ హారిస్ మరియు అత్బ బిన్ రబీఅ, షైబ బిన్ రబీఅ, వలీద్ బిన్ అత్బ గురించి అవతరించినది.

ఈ యుద్ధము గురించి సునన్ అబూదావూద్‌లో వివరణ ఇట్లు గలదు. హ్రజత్ అలీ ఇట్లు ఉల్లేఖించిరి. అత్బ బిన్ రబీఅ, అతని వెనుక అతని కుమారుడు, అతని సోదరుడు సైన్యము కంటే ముందుకు వచ్చి ఇట్లు అరిచిరి. మాతో తలపడుటకు ఎవరు వచ్చుచున్నారు? అన్సార్‌లోని చాలా మంది యువకులు ఇందుకు సమాధానమిచ్చిరి. మీరెవరని అత్బ ప్రశ్నించెను. మేము అన్సార్ అని వారు బదులిచ్చిరి. మీతో మాకెలాంటి పని లేదు, మేము మా చిన్నాన కుమారులతో మాత్రమే యుద్ధము చేయదలచితిమని అత్బ సమాధానమిచ్చెను. అందుకు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి ఓ హంజా లే, ఓ అలీ లే, ఓ ఉబైదహ్ బిన్ హారిస్ ముందుకెళ్ళుమనిరి. హ్రజత్ అలీ ఇట్లనిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలుపు వినగానే హ్రజత్ హంజ అత్బ వైపు వెళ్ళిరి. నేను షైబ వైపు వెళ్ళితిని. ఉబైదహ్ బిన్ హారిస్ వలీద్‌తో తలపడిరి. అప్పుడు ఇద్దరు పరస్పరం ఒకరినొకరు తీవ్రంగా గాయపర్చుకొనిరి. అనంతరం మేము వలీద్ వైపు వెళ్లి అతణ్ణి హతమార్చితిమి. ఉబైదహ్‌ను మేము యుద్ధ మైదానము నుండి వెనక్కి తీసుకొచ్చితిమి. బదర్‌కు సమీపములో గల సఫ్రా ప్రాంతములో వారు మృతి చెందిరి. కనుక అక్కడే వారిని సమాధి చేయబడెను. మరో కథనము ప్రకారము ఉబైదహ్ కాలి పిక్క తెగిపోయి, మూలుగ ప్రవహించుచుండెను. అప్పుడు అనుచరులు హ్రజత్ ఉబైదహ్‌ను ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకొచ్చిరి. వారు ఇట్లడిగిరి. ఓ రసూలుల్లాహ్! నేను అమరుడనా? నీవు తప్పక అమరుడవని వారు సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. మరో కథనము ప్రకారము హ్రజత్ ఉబైదహ్ బిన్ హారిస్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకొని రాగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి తలను తన తొడపై పెట్టుకొనిరి. అబూతాలిబ్ బ్రతికి వుంటే ఎంత బాగుండును. వారి కంటే ఎక్కువ నాకే హక్కు గలదు. కాని వారిట్లనే వారు.

ونسلمه حتى نصرع حوله ونذهل عن ابناءنا والحلائل

అనగా ముహమ్మద్‌ను మీకు అప్పగించుచున్నామనేది అసత్యము. వారి చుట్టు ప్రక్కల నుండి మేము ఓటమికి గురి చేయబడి, మా భార్యా పిల్లలను విస్మరించు స్థితి ఏర్పడినప్పుడే ఇది సాధ్యమగును. (అనగా మేము ప్రాణాలతో వున్నంత కాలము ముహమ్మద్ సల్లంనకు ఎవరు హాని కలగించలేరు). హుజూరె అన్వర్ ఇట్లనిరి. వారి మనోభావాలు

ఇట్లుండెను. హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ 63 సంIIల వయసులో అమరులైరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ అనుచరులను ప్రస్తావించిన తర్వాత నేను ఇండోనేషియాలో సుదీర్ఘ కాలము వరకు సేవలందించిన జీవిత సమర్పితులైన ముబల్లిఘ్ సిల్సిలహ్ గురించి ప్రస్తావించదలచితిని. 19 నవంబర్ తేదీన వారు మృతి చెందిరి. اناللهواناالیہراجعون- వీరి పేరు సుయూతి అజీజ్ అహ్మద్. వారి కుటుంబ సభ్యులలో వారి సతీమణి, ఇద్దరు కుమారులు, కుమార్తెలు, పది మంది మనుమలు, మనుమరాళ్ళున్నారు. వీరిలో ఆరుగురు వఖ్ఫెనౌలో కూడ చేరినారు. వీరు 17 ఆగస్టు 1944 తేదీన బోనె దక్షిణ సోలావేసిలో జన్మించిరి. వీరు జామిఅ రబ్వాలో సెప్టెంబర్ 1966 నుండి అక్టోబర్ 1971 వరకు విద్యనభ్యసించిరి. ఏప్రిల్ 1972లో ఇండోనేషియా కేంద్ర ముబల్లిఘ్‌గా వీరి నియామకం జరిగెను. 2000వ సంIIలో వీరికి హజ్ చేసే అనుగ్రహము లభించెను. 1972 నుండి 1979 వరకు దక్షిణ స్మాట్రా, లాంపూంగ్, జాంబీ, బెంకూలూలో ముబల్లిఘ్‌గా సేవలందించిరి. 1979 నుండి 1981 వరకు ముఅల్లిమీన్ తరగతిలో ఉపాధ్యాయునిగా సేవలందించిరి. 1981లో జమాఅత్ పోర్బుకేతూలో ముబల్లిఘ్‌గా నియమించబడిరి. అనంతరం 1982లో ముఅల్లిమ్, ముబల్లిఘ్ తరగతుల కొరకు ఉప డైరెక్టర్‌గా నియమించబడిరి. 1982 నుండి 1992 వరకు జామిఅ అహ్మదియ్య ఇండోనేషియాలో ప్రిన్సిపల్‌గా సేవలందించిరి. 1992 నుండి 2016 వరకు 20 సంIIలు ప్రచార సారథిగా సేవలందించిరి. 2016 నుండి తుది శ్వాస వరకు జామిఅ అహ్మదియ్య ప్రిన్సిపల్‌గా సేవలందించిరి.

వారు తమ వంశములో అహ్మదియ్యత్ ప్రవేశించిన విషయమును ఒక ఇంటర్వ్యూలో ఇట్లు తెలిపిరి. నేను, నా వంశము బైఅత్ చేయుటకు ప్రధాన కారణమేమనగా తుది కాలములో ఇమామ్ మహ్దీ అవతరించును, కనుక అతడు అవతరించినప్పుడు మీరందరు వారిని విశ్వసించవలెనని నా తాత (తండ్రి తరపున) ఆదేశించి యుండిరి. ఈ ఆదేశమును పాటించుటకు మా వంశము రెండు సార్లు ప్రస్థానము చేసెను. 1959 సంIIలో మా వంశము లాంపింగ్ వైపు ప్రస్థానము చేసెను. అనంతరం 1963 సంIIలో ఒక ముబల్లిఘ్ మౌలానా జేని ధలాన్ గారు ప్రచారము కొరకు లాంపింగ్ వచ్చిరి. ఇమామ్ మహ్దీ అవతరించారని వారు తెలిపిరి. కనుక 13 ఫిబ్రవరి 1963 తేదీన 19 సంIIల వయసులో నేను, నా వంశములోని 40 మంది మౌలానా జేని ధలాన్ గారిచే బైఅత్ చేసితిమి.

సుయూతి అజీజ్ గారి మాటలను అనుకరించుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. రబ్వాలో నివాసమున్నప్పుడు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి అనేక అనుచరులతో భేటి అగు అనుగ్రహము నాకు లభించెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్‌తో జరగిన ఒక ఆనందకరమైన భేటిని వారిట్లు ప్రస్తావించిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ ఖలీఫాగా ఎన్నికైనప్పుడు మేము వారితో మొదటి సారి భేటీ కాగా వారు మమ్ములను ఆలింగనం చేసుకొనిరి. మా చెంపలపై సుతిమెత్తగా తమ హస్తమును తట్టుచు వీరు ఇండోనేషియా నుండి వచ్చినారని అనిరి. మీరందరు ఎంతో దూరము నుండి ఇక్కడికి వచ్చిరి. కనుక మీరందరు నా కుమారులు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ ఆధ్యాత్మిక కాంతి సదా మా వెన్నంటే వుండెను. తద్వారా మా కష్టములన్ని తొలగిపోయెను. నేను ఇండోనేషియా తిరిగి వచ్చేటప్పుడు హుజూర్‌తో భేటి అగుటకు వెళ్ళితిని. మీకేమైనా అవసరమున్నదా అని హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ అడిగిరి. నాకు పుస్తకములు కావాలని నేను చెప్పగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ స్వయంగా తమ కలముతో సుయూతికి పుస్తకములు ఇవ్వండని ఒక పత్రము వ్రాసిచ్చిరి. కనుక రూహాని ఖజాయిన్ పూర్తి సెట్ (హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పుస్తకముల 23 సంపుటిలు) నాకివ్వబడెను. అది ఇప్పటి వరకు నా వద్ద గలదు. బయలు దేరే ముందు హుజూర్ చాలా సమయము వరకు నన్ను కౌగిలించుకొని నా చెవిలో ఇట్లనిరి. తమ యజమానిని ఎన్నడు మోసము చేయకు. ఇదే నా ఉపదేశము.

అబ్దుల్ బాసిత్ అమీర్ జమాఅత్ ఇండోనేషియా ఇట్లు వ్రాసిరి. సుయూతి అజీజ్ గారు ఎంతో నిరాడంబర

వ్యక్తిత్వము కలిగివుండిరి. వినమ్రత, విధేయతకు ఆదర్శవంతులు. ప్రతి స్థితిలో సహనము, ఓర్పు వహించేవారు. దుఆలు చేయువారు, తహజ్జుద్ చదివేవారు, అల్లాహ్ తఆలాపై ఎంతో విశ్వాసము కలిగివుండిరి. ఖిలాఫత్ వ్యవస్థ, ఖలీఫాల పట్ల ఎంతో విశ్వసనీయత, హృదయపూర్వక ప్రేమానురాగము, అభిమానము కలిగివుండిరి. తమ వ్యక్తిగత పనులపై జమాఅత్ పనులకు ప్రపాధాన్యతనిచ్చేవారు.

వారి కుమార్తె మర్దియా గారిట్లు వ్రాసిరి. మా నాన్న గారు తమ జీవితమును సంపూర్ణ రీతిలో సమర్పించిరి. తమ జీవితమును జమాఅత్ పనులలో గడిపిరి. శిక్షణ ఇచ్చుటలో మా నాన్న గారి పద్ధతి ఎట్లుండెననగా ఎక్కువ ఉపదేశించక తమ ఆచరణతో ఆదర్శంగా నిలిచేవారు. వారి మరో కుమార్తె అమ్తుల్ అలీమ్ ఇట్లు వ్రాసిరి. మా నాన్న గారు సదా సత్యమే పలికేవారు, తమ పిల్లలతో కూడ ఎన్నడు అబద్దమాడేవారు కాదు. తహజ్జుద్ ఎన్నడు విడిచేవారు కాదు, సదా మస్‌జిద్‌నకు వెళ్లి నమాజ్ సామూహికంగా సలుపేవారు.

వారి రెండవ సతీమణి ఇట్లనిరి. రబ్వాకు బయలు దేరే ముందు నా కుటుంబము, నా సర్వస్వము, నా వారసులు ఖిలాఫతే, నా జీవితము, నా మరణము జమాఅత్ కొరకే అని చెప్పిరి. అహ్మద్ నూర్ ముబల్లిఘ్ గారిట్లనిరి. వారు నాకొక ఉపదేశము ఎల్లప్పుడు చేసేవారు. అదేమనగా అల్లాహ్ తఆలాను ఎన్నడు విస్మరించకు, అల్లాహ్ తఆలాతో యాచించుచుము. అతడు తన దాసుని దుఆను ఎన్నడు రద్దు చేయడు.

ఇలాగే ముబల్లిఘ్ హాషిమ్ గారిట్లు వ్రాసిరి. అహ్మదియ్య జమాఅత్ సత్యమునకు అన్నిటికంటే పెద్ద నిదర్శనము ఏమిటని ఒక సారి వారు మమ్ములను ప్రశ్నించిరి. ఇందుకు మేము పవిత్ర ఖుర్ఆన్, హదీస్ ప్రకారమే సమాధానిమిచ్చితిమి. కాని వారిట్లనిరి. ప్రతి అహ్మది తనను తాను సత్య నిదర్శనముగా భావించవలెను. మనలోని ప్రతి ఒక్కరు ఈ జమాఅత్ సత్యమునకు సాక్షిగా నిలిచే విధంగా తమను తాము ప్రతిభావంతులుగా చేసుకోవలెను.

ఖుత్బాలను చాలా శ్రద్ధగా వినేవారు. అనంతరం విద్యార్థులతో ఖుత్బాల విషయములపై చర్చించేవారు. విద్యార్థులు ముఖ్యమైన అంశములు వ్రాసుకున్నారా లేదా అని నిర్ధారించుకొనేవారు. వర్తమాన ఖలీఫా సందేశమును అర్థము చేసుకున్నారా లేదా అని గమనించేవారు. ఖిలాఫత్ విధేయత వహించాలని ఎల్లప్పుడు ఉపదేశించేవారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ చేసివుండిరి. వారి పార్థివ దేహం 23 నవంబర్ తేదీన ఇండోనేషియా చేరెను. 24 నవంబర్‌న కేంద్ర పారూమ్‌లోని మూసీల సమాధి స్థలంలో సమాధి చేయబడిరి. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! జన్నతుల్ ఫిర్‌దౌస్‌లో గొప్ప స్థాయి అందించుగాక! వారి కటుంబ సభ్యులకు సహనము కల్పించుగాక! వారి సంతానము, భావి తరాలు వారి అడుగుజాడన నడుచుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.......................................................................

.......................................................................

.......................................................................